# "తెలియని రహస్యం"

ఎస్. ఏ. జి. ప్రసాద్

ఉదయం పదకొండు గంటలు దాటింది.

లూసీ ప్రయాణానికి సిద్ధమైంది. ఆమె చక్కనిదుస్తులు ధరించి, చూపరుల కాకర్షణ కలిగిస్తున్నది. ఆమె బసచేసిన హోటలు గదిలోని తనకొద్దిపాటి సామాను టాక్సీలో భద్రపరిచింది. ఆఖరిసారిగా హోటల్ యజమానికి కృతజ్ఞత తెలిపి, బయల్దేరింది. ఇంతలో హోటలులోని హానర్ బుల్ బట్లర్ కంగారుగావచ్చి, తనయజమానిచెవిలోఏదో (?) చెప్పాడు, యజమాని గబగబ లూసీని సమీపించి, ఏదో అడగాలనుకొని. అడగ లేక సంశయించాడు. లూసీ వెంటనే ఏమి టన్నట్లు తలపైకెత్తింది.

యజమాని మెల్లగా "క్షమించాలి, మీ రూములో అమర్చిన టేబుల్ గడియారం కనబడటంలేదండీ" అంటూ తన సంశయాన్ని వెలిబుచ్చాడు

"గడియారమా ? నాకు తెలియదండి" ఏమీఎరగనట్లు లూసీ జవాబిచ్చింది.

"అదికాదండి. ప్రొద్దుటివరకు అది తమరూములోనే వున్నట్లు మాబట్లరు చెప్తున్నాడు. ఇప్పుడుచూస్తే అది కనిపించుట లేదట. అందుకని మిమ్మల్ని .. ......"
అంటుండగానే

"అయితే, అదినేను తీశాననా?" లూసీ గంభీరంగా పలికింది.

"మీరుతీశారని నేననుగాని, అది అక్కడ ప్రొద్దుటివరకు వుందని–మాత్రం నానమ్మకం" అంటూ నసిగాడు యజమాని.

అసలు అది నాగదిలో వున్నట్లు కూడా నే గమనించలేదండీ, అయినా నాకు టైము కావలసివస్తే నాచేతి గడియారాన్నే చూసు కునేదాన్ని. నాకు దాని వివరాలు ఏమీ తెలియవండి, దయవుంచి యింకెవరినైనా కనుక్కోండి, నాకు బండికిటైమవు తున్నది." అంటూ తన ప్రయాణానికి తొందర పడసాగింది.

"క్షమించాలి. అది ప్రొద్దుటివరకు మీ గదిలో చూచినట్లు మాబట్లరు చెప్తున్నాడు. మీరు గది ఖాళీచేయటం, గడియారం మాయమవడం ఒకేసారి జరిగినయ్."
అంటూ యజమాని నెమ్మదిగా – పలికాడు.

"అయితే, మీగడియారాన్ని నేను దొంగిలించాననేగా మీఅనుమానం?" లూసీ అడగదల్చుకున్నది సూటిగా అడిగేసింది.

"మాకు ఒకరిమీద అనవసరంగా నింద వేయాలనిలేదు. మీగదిలో వస్తువు పోయింది గనుకనే మిమ్మల్ని అడగవల్సి వచ్చింది"

యజమానికొంచెంహోదాతో పలికాడు.

యజమాని మాటలతో, అంతులేని ఆవేశంతో లూసీ చండీరూపం దాల్చింది. ఒకసారి తన చేతిగడియారం చూచుకున్నది ఇంకా తన ప్రయాణానికి, అరగంట వ్యవధి మాత్రమేవున్నది. వస్తువు (పోయిన గడియారం) సంగతి తేలేవరకు యజమాని తనని వదలడనుకుంది. అప్పటికే హోటల్ ముందు జనంచేరారు.

లూసీ యజమానివైపుతిరిగి. "ఇదిగో, మీరు నన్ననవసరంగా అనుమానిస్తున్నారు, నాకవతల చాల అర్జంటు పనులున్నాయ్. నేను ప్రయాణం ఆపుకున్నానంటే దానికి తగిన నష్టపరిహారం మీరు చెల్లించాల్సి వుంటుంది" అంటూ బెదిరింపుగా పలికింది.

"ఇదిగో మీపనులతో, ప్రయాణాలతో మాకు సంబంధంలేదు. మాకు కావలసింది మా గడియారంసంగతి" యజమాని నిక్కచ్చితంగా జవాబిచ్చాడు, 'మీరుఏమైనా జెప్పండి, నేనుమాత్రం ప్రయాణం ఆప దల్చుకోలేదు. తరువాత ఇక మీఇష్టం.' తననిర్ణయాన్ని లూసీ చెప్పివేసింది.

"గడియారం సంగతి తేలేవరకు మిమ్మల్ని ఒక్క అడుగుకూడా కదల నివ్వం" హోటల్ యజమాని తానుచెప్ప వలసింది నిర్మొహమాటముతో మొహాన అనేశాడు.

ఈమాటతో లూసీ మరీ రెచ్చిపోయింది. తనని, అందులో ఆడదాన్ని పట్టుకొని పది మందిలో నిలవేయడం, పైగా అపవాదంట గట్టడం భరించలేక పోయింది. తోక తొక్కిన త్రాచులాగా మేనేజరువైపు తిరిగి, "అయితే మీరు చేయగలదింది చేసుకోండి" అంటూ తెగించి బయల్దేర బోయింది,

ఇంతలో హోటల్ యజమాని పోలీసు ఇన్‌స్పెక్టరుకు ఫోన్‌చేశాడు అయిదు నిమిషాలలో ఇన్‌స్పెక్టరు అనుచరులతో హుటాహుటిన వచ్చేసాడు యజమాని జరిగినదంతా పొల్లుపోకుండా చెప్పేసాడు వెంటనే సోదాచెయ్యమనికూడా చెప్పాడు.

ఇన్‌స్పెక్టరు లూసీవైపు తిరిగి "ఏమండీ, మిమ్మల్ని మేము సోదాచేయ టానికి అభ్యంతరమేమైనా......" కొద్ది

(మిగతా 14వ పేజీలో )


## శుభవార్త

డాక్టర్లకు సాధ్యము కానివి. వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్ఠు, బొల్లి కేన్సర్, క్షయ, పిచ్చి నపుంసకత్వము సంతానములేనివారు కూడా శ్రీయోగి గారి చికిత్స వలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసిన వారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వల్ల దేహములో వున్న వ్యాధులు తొలిగిపోవుటయేగాక నూతనయవ్వనము కలుగును వివరము కోరువారు పోస్టుఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు :

యోగాశ్రమము

పోస్టు: పెదవాల్తేరు

విశాఖపట్నం-3

# తెలియని రహస్యం

(6వ పేజీ తరువాయి)

తగ్గుస్వాయిలో అడిగాడు.

"నిరభ్యంతరంగా చూసుకోండి" లూసీ జవాబిచ్చింది.

"కాని... " అంటూ లూసీ ఏదో చెప్పబోయి కొంచెం ఆగింది.

'ఊ...మీ అనుమానమేమిటో చెప్పండీ' వెంటనే ఇన్‌స్పెక్టరు అడిగాడు.

"ఏమీలేదండీ ..., నాకతవల చాల అర్జంటు పనులున్నాయ్. ఇప్పుడు నా ప్రయాణం ఆగిందంటేనాకు చాలా కష్టం కలుగుతుంది. నాకింకా పావుగంట కంటే ఎక్కువవ్వైములేదు. గడియారం కన్పించకపోతే మీరు నష్ట పరిహారం యిచ్చిచాల్సి వుంటుంది. తన ఖచ్చితమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

ఇన్‌స్పెక్టరు కొంచెం సందిగ్ధావస్థలో పడ్డాడు. వెంటనే, ఊ "కానివ్వండి. నష్ట పరిహారం నేనిచ్చుకుంటాను" హోటల్ యజమాని ధైర్యంగా పలికాడు.

ఇన్‌స్పెక్టరు, తన అనుచరులతో లూసీ సామానంతా సోదాచేయసాగాడు. ఆమె టాక్సీలో పెట్టించిన సామానంతా ఒక్కొక్కటే దింపించి కలయజూచారు. అక్కడ సమూహమైన జనం, ముందు జరుగబోయే దానికి ఎదురు చూడసాగారు. సోదాఅంతా ముగిసేసరికి యింకా పన్నెండు గంటలకు ఐదునిమిషాలు తక్కువగావుంది.

సోదాలో ఏమీ కనిపించకపోయేసరికి — యజమాని కొంచెం కంపించసాగాడు; లూసీమొఖం వికసించింది: ఇన్‌స్పెక్టరు, అనుచరులతో ప్రక్కకు ఒదిగి నిలబడ్డారు.

లూసీ తన ప్రయాణాన్ని నష్ట పరిహారాన్ని గురించి హెచ్చరించింది. హోటలు యజమానికేమీ పాలుపోవడంలేదు. తాను జరిపించినదంతా వృధాశ్రమ అనుకున్నాడు. పైగా నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చేసరికి మరీ తికమకలోపడ్డాడు ఇన్‌స్పెక్టరు యిక తాను. ముందేమి చేయాలో తేల్చుకోలేక పోతున్నాడు,.

ఇంతలో. హోటలు యెదురుగానున్న 'టవరుక్లాక్' పండ్రెండు కొట్ట నారంభించింది. యజమానిగుండెలో గంటలు మారు మ్రోగ సాగినయ్. లూసి ఒక్కొక్క గంటే మనసులో లెక్కేసుకోసాగింది. అక్కడ చేరినవారుకూడా ఏవో ఆలోచిస్తున్నారు.

'టవరుక్లాక్' గంటలుకొట్టి తనపని ముగించింది, అంతా నిశ్శబ్దంగావుంది. ఇంతలోనే. వెంటనే. మళ్ళీ సన్నని శబ్దంతో గంటలు వినిపించసాగినవి. అంతా శబ్దం వచ్చే వైపు పరికించి చూడసాగారు. ఒక్కసారిగా అక్కడ చేరినజనం, కాని స్టేబుల్ల్సు, పోలీసు ఇన్‌స్పెక్టరు మున్నగువారంతా విస్తుపోయారు. తనలో నుంచే గంటలు వినిరావడం చూచి లూసీ స్తంభించిపోయింది. హోటల్ యజమాని సంతోషంతో ఎగిరి గంతేసాడు. సన్నని శబ్దంతో పండ్రెండు కొట్టి ఆగిపోయింది.

వెంటనే యజమాని "ఇదిగో మా గడియారం" అంటూ లూసీని సమీపించాడు.

లూసీ తలవంచుకొని, శిలా ప్రతిమలాగ నిల్చుండిపోయింది. ఇకచేసేది లేక లూసీ వణుకుతున్న చేతులతో, తాను ధరించిన బుట్టగౌనులోనుంచి గడియారం బయటికి తీసింది. జనమంతా విస్తుపోయారు.

ఇన్‌స్పెక్టరు కలా,నిజమాఅని ఆశ్చర్యపోయారు

యజమాని, వెంటనే "చూశారా : ఇన్‌స్పెక్టర్ ! మాగడియారం ఎక్కడున్నా హెచ్చరిక చేస్తుంది" ఉత్సాహంగా అరిచాడు

ఇన్‌స్పెక్టరు కిదంతా అయోమయంగా వుంది. మళ్ళీ హోటల్ యజమాని చెప్పటం ప్రారంభించాడు.

'ఇది మామూలు గడియారంకాదు సార్: ఇది ప్రతిగంటకు గంటలు వినిపిస్తుంది. ఇది చాలా విలువైందికూడా. టేబిల్ గడియారములలో ఇది కొత్తమోడల్ సార్. అందుకే మాకిదంటే అభిమానం" అంటూ దానిరహస్యం వెలిబుచ్చాడు అతి సంతోషంతో.

రహస్యం తెలియని లూసీముఖం నల్లబారింది.

వెంటనే ఇన్‌స్పెక్టరు ఆదేశంతో, లూసీ లజ్జాకజ్జలిత హృదయంతో, మ్లాన మొహంతో పోలీస్‌కారును ఎక్కింది.

గుమిగూడిన జనమంతా గందరగోళంతో లూసీవైపు, గడియారంవైపు, ఇన్‌స్పెక్టరు వైపు చూసారు. వారికేమి సరిగా అర్థం గాలేదు.

హోటల్ యజమాని, నష్టపరిహారం తప్పించినందుకు, కృతజ్ఞతగా (?) గడియారం (నిర్జీవమైనది) వైపు ఒకచూపు చూసాడు. గడియారం — విజయగర్వంతో (పెద్దముల్లు) టిక్ టిక్ మంటూశబ్దం చేస్తున్నది.

---


# NOTICE

IN THE COURT OF THE I ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD-A. P.

O P. No. 11 of 1968.

Between:-

S. S. Scindia . Petitioner.

and

All Concerned . Respondents

In The matter of Permission for selling the Minors, Arjunkumar and Asha Devi, share in H. No. 1-10-115. Ashoknagar, Hyderabad

The petitioner has applied to the above Court for grant of permission to alienate by sale of the minors shares in H. No. 1-10-115, Ashoknagar, Hyderabad under Sec. 8 of Hindu Minority and Guardianship Act of 1956 and the hearing is posted to 5th March 1968 at 11-00 before the Court.

All persons interested are requested to appear on the said date and put their objections in writing Otherwise the petition will be allowed. Copy of the Petition can be obtained at the following address.

By Order of Court
(L. K. SRINIVASA RAO)
Advocate for Petitioner
4-5-485, Sultan Bazar,
Hyderabad-A, P.

*Hyderabad-A. P*
D/15-2-1968.